# AP DSC SA

## Previous Year Paper

### (Social)

### 2012

Total no. of Printed Pages : 24
ముద్రించిన మొత్తం పేజీలు : 24

BOOKLET **C**
బుక్‌లెట్

Hall Ticket No. / హాల్ టికెట్ నెంబరు

4206040(3661)

Signature of Invigilator / పర్యవేక్షకుని సంతకం

Annayamo

# TRT-3411-TM

**Time : 2 Hours, 30 Minutes**
సమయం : 2 గం॥ 30 ని॥ లు

**Max. Marks : 160**
గరిష్ఠ మార్కులు : 160

**Instructions to the candidates :**
అభ్యర్థులకు సూచనలు :

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers in the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపుల ఇచ్చిన సూచనలను చదివి తదనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 160 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 160 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.

## PART-I
## GENERAL KNOWLEDGE AND CURRENT AFFAIRS

1. రాష్ట్రీయ మండలిని (రాజ్యసభను) మొదట ఏర్పాటు చేసినది
   (1) 1950 జనవరి 26
   (2) 1952 ఏప్రిల్ 3
   (3) 1951 జనవరి 26
   (4) 1950 జనవరి 30

2. జరిగిన యుద్ధాలకు సంబంధించి సరయిన చారిత్రక క్రమం :
   (1) వాండివాష్ యుద్ధం, ప్లాసీ యుద్ధం, బక్సార్ యుద్ధం
   (2) బక్సార్ యుద్ధం, ప్లాసీ యుద్ధం, వాండివాష్ యుద్ధం
   (3) ప్లాసీ యుద్ధం, బక్సార్ యుద్ధం, వాండివాష్ యుద్ధం
   (4) ప్లాసీ యుద్ధం, వాండివాష్ యుద్ధం, బక్సార్ యుద్ధం

3. బౌద్ధ మతాధ్యాయన స్థావరమైన తక్షశిల విశ్వవిద్యాలయం ఉన్న స్థలం
   (1) పశ్చిమ పాకిస్తాన్
   (2) తూర్పు బీహార్
   (3) పశ్చిమ ఉత్తరప్రదేశ్
   (4) దక్షిణ నేపాల్

4. "మీరు నాకు రక్తం ఇవ్వండి. నేను మీకు స్వేచ్ఛ తీసుకు వస్తాను" అని అన్నవారు
   (1) చంద్రశేఖర ఆజాద్
   (2) భగత్ సింగ్
   (3) భాయి మోహన్ సింగ్
   (4) సుభాష్ చంద్ర బోస్

5. స్వాతంత్ర్య పోరాటంలో జరిగిన సంఘటనలకు సంబంధించి సరయిన చారిత్రక క్రమం
   (1) క్రిప్స్ మిషన్, క్విట్ ఇండియా ఉద్యమం, కేబినెట్ మిషన్
   (2) కేబినెట్ మిషన్, క్రిప్స్ మిషన్, క్విట్ ఇండియా ఉద్యమం
   (3) క్రిప్స్ మిషన్, కేబినెట్ మిషన్, క్విట్ ఇండియా ఉద్యమం
   (4) క్విట్ ఇండియా ఉద్యమం, క్రిప్స్ మిషన్, కేబినెట్ మిషన్

6. బ్రిటిష్ సామ్రాజ్యం నియమించిన మొదటి వైస్రాయ్
   (1) లార్డ్ డల్హౌసీ
   (2) లార్డ్ కానింగ్
   (3) లార్డ్ డుఫరిన్
   (4) లార్డ్ హార్డింగ్

7. '2 స్టేట్స్' అనే గ్రంథ రచయిత
   (1) సి. రంగరాజన్
   (2) ప్రణబ్ ముఖర్జీ
   (3) సుబ్రహ్మణ్యస్వామి
   (4) చేతన్ భగత్

8. కిందివాటిలో భూమి నుంచి సముద్రం వరకు ఉండే సరయిన విన్యాసం (కాన్ఫిగరేషన్)

(1) భూమి, ఖండతీరపు ఉన్నతి, ఖండతీరపు వాలు, ఖండతీరపు అంచు

(2) భూమి, ఖండతీరపు అంచు, ఖండతీరపు వాలు, ఖండతీరపు ఉన్నతి

(3) భూమి, ఖండతీరపు అంచు, ఖండతీరపు ఉన్నతి, ఖండతీరపు వాలు

(4) భూమి, ఖండతీరపు వాలు, ఖండతీరపు ఉన్నతి, ఖండతీరపు అంచు

9. 'ఖాసీలు' ఈ ప్రాంతానికి చెందిన గిరిజనులు :

(1) మేఘాలయ, త్రిపుర

(2) పశ్చిమ ఉత్తరప్రదేశ్

(3) ఛత్తీస్‌గఢ్

(4) అండమాన్, నికోబార్ దీవులు

10. క్వాషియోర్కర్ వ్యాధికి ఇది లోపించడం కారణం :

(1) కాల్షియమ్

(2) పొటాషియమ్

(3) ప్రోటీన్

(4) సోడియమ్

11. 1921 లో మహిళలకు ఓటు హక్కు కల్పించిన మొదటి రాష్ట్రాలు :

(1) పంజాబ్, బెంగాల్

(2) బొంబాయి, మద్రాసు

(3) బీహార్, ఒరిస్సా

(4) అస్సామ్, మధ్య పరగణాలు

12. కింది వాటిలో సరయినది :

(1) నదీలోయ U ఆకారంలో ఉంటుంది; హిమానీ నదీలోయ V ఆకారంలో ఉంటుంది

(2) నదీలోయ V ఆకారంలో ఉంటుంది; హిమానీ నదీలోయ U ఆకారంలో ఉంటుంది

(3) ఫయర్డ్‌లు, వర్తాలు (cirques) అనేవి నదులు ఏర్పరిచిన భూస్వరూపాలు

(4) స్పిట్ అనేది పవనం ఏర్పరిచిన నిక్షేపణ భూస్వరూపం

13. కింది స్థాయి వాతావరణంలోని పొడి గాలిలో ఉన్న ప్రధాన వాయువుల అవరోహణ శాతాలకు సంబంధించిన సరయిన క్రమం

(1) నైట్రోజన్, ఆక్సిజన్, హైడ్రోజన్, ఆర్గాన్

(2) నైట్రోజన్, ఆక్సిజన్, హైడ్రోజన్, కార్బన్‌డైఆక్సైడ్

(3) నైట్రోజన్, ఆక్సిజన్, కార్బన్‌డైఆక్సైడ్, ఆర్గాన్

(4) నైట్రోజన్, ఆక్సిజన్, ఆర్గాన్, హైడ్రోజన్

14. 2011 ఆగస్టు 15 న, పేదవారికి రూ. 5/- లకు మధ్యాహ్న భోజనం ఇవ్వడానికి 'దాల్‌బాత్' పథకం ప్రవేశ పెట్టిన రాష్ట్రం :

(1) బీహార్

(2) ఛత్తీస్ గడ్

(3) ఝార్ఖండ్

(4) ఉత్తరాఖండ్

15. భారతీయ రైల్వేలు, 2011 లో దేశంలోనే మొదటి గ్రీన్ స్టేషన్ ను ప్రారంభించిన స్థలం :

(1) మన్వాల్

(2) కాచిగూడ

(3) గోరఖ్‌పూర్

(4) డార్జిలింగ్

16. కింది వాటిలో సరికానిది :

(1) సంగ్లూ కమిటీ, కామన్వెల్త్ క్రీడల కుంభకోణానికి సంబంధించింది

(2) ఉషా థొరాట్ కమిటీ, బాంకింగేతర ఆర్థిక కంపెనీల క్రమబద్ధీకరణకు సంబంధించింది

(3) శ్యామలా గోపీనాథ్ కమిటీ, బాంకులలో ఖాతాదారు సేవలకు సంబంధించింది

(4) శివరాజ్ పాటిల్ కమిటీ, స్పెక్ట్రమ్ కేటాయింపులకు సంబంధించింది

17. కింది వానిలో సరైనది

(1) AB రక్త వర్గం వ్యక్తులు AB రక్త వర్గం వారి నుండి మాత్రమే రక్తం తీసుకోవచ్చు

(2) O రక్తవర్గం వ్యక్తులు A, B, AB, O రక్తవర్గం వారి నుండి రక్తం తీసుకోవచ్చు

(3) AB రక్త వర్గం వ్యక్తులు AB రక్త వర్గం వారికి మాత్రమే రక్తదానం చేయవచ్చు

(4) A రక్తవర్గం వ్యక్తులు A రక్తవర్గం వారికి మాత్రమే రక్తం దానం చేయవచ్చు

18. ఆప్టికల్ ఫైబర్‌లు, ఈ సూత్రాన్ని అనుసరించి పనిచేస్తాయి

(1) సంపూర్ణ అంతర పరావర్తనం

(2) రేఖాత్మక కాంతి వ్యాపనం

(3) సంపూర్ణ అంతర విక్షేపం

(4) సంపూర్ణ అంతర వక్రీభవనం

19. ప్రస్తుతం రాజ్యసభ సభా నాయకుడు :

(1) కె. రహ్మాన్

(2) హమీద్ అన్సారీ

(3) అరుణ్ జైట్లీ

(4) డా. మన్మోహన్ సింగ్

20. 2012 సంవత్సరానికి లారూస్ ప్రపంచ క్రీడాకారుడి అవార్డు పొందిన వారు

(1) రాఫెల్ నాదల్

(2) నొవాక్ జొకొవిక్

(3) మార్క్ వెబర్

(4) ఉసయిన్ బోల్ట్

21. 'విద్య అనేది వర్తమానం కోసం, భవిష్యత్తు కోసం చేసే విలక్షణమైన పెట్టుబడి', అని పేర్కొన్నది

(1) జాతీయ విద్యావిధానం, 1986

(2) భారత రాజ్యాంగం

(3) జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం-2000

(4) కొఠారీ కమీషన్, 1964-66

22. ''ఉపాధ్యాయ విద్య అనేది ఒక నిరంతర ప్రక్రియ. అందులోని వృత్తిపూర్వ, వృత్త్యంతరాలు విడదీయ లేనివి'' అనే ఈ స్టేట్‌మెంట్ ఇచ్చింది

(1) విశ్వవిద్యాలయ విద్యా కమీషన్ నివేదిక

(2) సెకండరీ విద్యా కమీషన్ నివేదిక

(3) ఉపాధ్యాయుల జాతీయ కమీషన్

(4) జాతీయ విద్యావిధానం, 1986

23. ఆంధ్ర ప్రదేశ్‌లోని పాఠశాల ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణను అందించే ప్రధాన సంస్థ

(1) రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ

(2) పాఠశాల విద్య సంచాలకుల కార్యాలయం

(3) వయోజన విద్య సంచాలకుల కార్యాలయం

(4) రాష్ట్ర విద్యా సాంకేతిక విజ్ఞాన సంస్థ

24. కింది వాటిలో విద్యమూల స్తంభాల్లో ఒకటి కానిది

(1) వ్యక్తిగా రూపు దిద్దు కోవడానికి అభ్యసించడం

(2) తెలుసుకొనేందుకు అభ్యసించడం

(3) సంపాదనకు అభ్యసించడం

(4) పని చేయడానికి అభ్యసించడం

25. పి. డబ్ల్యు. డి. (P.W.D.) చట్టం - 1995 లో పి.డబ్ల్యు.డి. (P.W.D.) అంటే

(1) పర్సన్స్ విత్ డిసెబిలిటీస్

(2) ప్రోగ్రామ్ ఫర్ ఉమెన్స్ డెవలప్‌మెంట్

(3) పీపుల్ విత్ డిస్‌లెక్సియా

(4) ప్రోగ్రామ్ ఫర్ ది వెల్‌ఫేర్ ఆఫ్ డిసేబుల్డ్

26. కింది వాటిలో 'అందరికీ విద్య' కు సంబంధం లేనిది

(1) వయోజన విద్య

(2) విద్య-ప్రపంచీకరణ

(3) విద్యను సార్వత్రీకరించడం

(4) నిరంతర విద్య

27. సూక్ష్మస్థాయి విద్యా ప్రణాళిక అనేది, ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం

(1) ఒ. బి. బి. OBB

(2) ఎ. పి. పి. ఇ. పి. APPEP

(3) డి. పి. ఇ. పి. DPEP

(4) ఎన్. పి. ఇ. జి. ఇ. ఎల్. NPEGEL

28. 3 R లు సూచించేవి

(1) రీడింగ్, రైటింగ్, రీసర్చింగ్

(2) రీడింగ్, రీసర్చింగ్, అరిథ్‌మెటిక్

(3) రీడింగ్, రైటింగ్, అరిథ్‌మెటిక్

(4) రీడింగ్, రిమెంబరింగ్, రికగ్నైజింగ్

29. కౌమార విద్య ప్రధాన ధ్యేయం :

(1) కౌమారుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచడం

(2) కౌమారుల్లో జీవన నైపుణ్యాలు వృద్ధిచేయడం

(3) కౌమారుల్లో సృజనాత్మకతను పెంచడం

(4) కౌమారుల్లో విద్యావరమైన నైపుణ్యాలు పెంచడం

30. UNICEF, UNESCO, WHO లు ఇచ్చిన జీవన నైపుణ్యాల పట్టికలో లేనిది

(1) స్వీయ జాగృతి

(2) నిర్ణయం తీసుకోవడం

(3) భావ ప్రసారం

(4) హస్తకళ

31. కింది వాటిలో 'భిన్నమైన సామర్థ్యాలున్న పిల్లల విద్య' కు సంబంధం లేనిది

(1) వికలాంగులకు సమైక్య విద్య

(2) సమ్మిళిత విద్య

(3) సృజనాత్మక విద్య

(4) ప్రత్యేక విద్య

32. 'ప్లస్ కరిక్యులమ్' వీరి కుద్దేశించింది

(1) పనిచేసే పిల్లలు

(2) సెకండరీ పాఠశాల విద్యార్థులు

(3) సీనియర్ సెకండరీ విద్యార్థులు

(4) ప్రత్యేక అవసరాలు గల పిల్లలు

33. 'సుస్థిరాభివృద్ధి' లక్ష్యం

(1) అన్ని వనరుల సమీకరణ

(2) వనరుల అభిలషణీయ వినియోగం

(3) వనరులను వినియోగించు కోకపోవడం

(4) వనరులను పరిరక్షించడం

34. 'గ్రీన్ హౌస్ ప్రభావం' దీనికి సంబంధించింది

(1) న్యూక్లియర్ రేడియేషన్

(2) థర్మల్ రేడియేషన్

(3) అయొనైజింగ్ రేడియేషన్

(4) రసాయన రేడియేషన్

35. జాతీయ విద్యావిధానాన్ని సూచించడానికి 1964 లో భారత ప్రభుత్వం నియమించిన విద్యా కమీషన్ అధ్యక్షులు

(1) జాకీర్ హుస్సేన్

(2) కొఠారి డి. ఎస్.

(3) బుచ్ యం. బి.

(4) మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్

36. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (C.C.E.) ప్రాధాన్యం ఇవ్వని అంశం

(1) ఏకకాల మదింపు

(2) క్రమబద్ధమైన మదింపు

(3) బహుళ రకాల మదింపు

(4) క్రమబద్ధమైన ఫీడ్‌బ్యాక్

37. కింది వాటిలో, ఆంధ్ర ప్రదేశ్‌లో వృత్తిపూర్వ ఉపాధ్యాయ విద్యాసంస్థ కానిది

(1) సి. టి. ఇ. CTE

(2) డి. ఐ. ఇ. టి. DIET

(3) ఎస్. సి. ఇ. ఆర్. టి. NCERT

(4) ఐ. ఎ. ఎస్. ఇ. IASE

38. విద్యాహక్కు చట్టం-2009, దాని నియమాల పరిధిలో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విధి కానిది

(1) చట్టం నిర్దేశించిన విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయుల అవసరాన్ని నియోగాన్ని అంచనా వేయడం

(2) స్థానిక అధికారులను ప్రకటించడం

(3) పాఠశాల నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియ

(4) సముచితమైన ఉపాధ్యాయ విద్యా సదుపాయాలను అంచనా వేయడం

39. జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం - 2005 ను రూపొందించింది

(1) ఎస్. సి. ఇ. ఆర్. టి.

(2) ఎస్. సి. టి. ఇ.

(3) సి. ఎ. బి. ఇ.

(4) సి. బి. ఎస్. ఇ.

40. జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం-2005 లో తెలిపిన బోధనాభ్యసన విధానానికి ఆధారం

(1) నిర్మాణాత్మక అభ్యసన నియమాలు

(2) ప్రవర్తనా పరమైన అభ్యసన నియమాలు

(3) జ్ఞానాత్మక అభ్యసన నియమాలు

(4) గెస్టాల్ట్ అభ్యసన నియమాలు

41. ఈ అంశంమీద చేయబడిన చట్టం సామ్యవాదాన్ని అనుసరించి చేయబడలేదు
(1) బ్యాంకుల జాతీయకరణ
(2) భూ సంస్కరణలు
(3) స్వదేశీ సంస్థానాల విలీనం
(4) రాజ్యాభరణాల రద్దు

42. 'రాజ్యాంగ పీఠిక' ఈ పదాలతో పూర్తి అవుతుంది
(1) శాసనంగా రూపొందించుకుని, ఎంపిక చేసుకున్న ఈ రాజ్యాంగాన్ని భారతీయులకు యిచ్చుకున్నాం
(2) ఎంపిక చేసికొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే యిచ్చుకున్నాం
(3) శాసనంగా రూపొందించుకుని, ఎంపిక చేసుకున్న ఈ రాజ్యాంగాన్ని భారత జాతికి యిచ్చుకున్నాం
(4) ఎంపిక చేసికొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని భారత పౌరులకు యిచ్చుకున్నాం

43. సుప్రీం కోర్టు జడ్జీల సంఖ్యను మార్చే అధికారం వీరికి కలదు
(1) రాజ్యసభ (2) లోకసభ
(3) పార్లమెంట్ (4) రాష్ట్రపతి

44. భారత దేశంలో వీరికి ఓటు హక్కు కలదు
(1) భారత దేశ నివాసికి
(2) భారత దేశంలోని కాపురస్థులెవరికైనా
(3) భారత దేశంలోని వయోజన నివాస పౌరునికి
(4) భారత దేశంలోని వయోజన అక్షరాస్య పౌరునికి

45. భారత దేశంను 'గణతంత్ర' అని అనుటకు గల కారణం
(1) దేశాధినేత ఎన్నుకోబడిన, ప్రతినిధి కావటం
(2) పార్లమెంటరీ విధానమును కలిగి ఉండటం
(3) లిఖిత రాజ్యాంగం కలిగి ఉండటం
(4) ఎగువ సభ కన్న దిగువ సభకు ఎక్కువ అధికారాలుండటం

46. సమాచార హక్కు దీనికి సంబంధించినది
(1) సాంఘిక హక్కు
(2) ప్రాథమిక హక్కు
(3) న్యాయ పరమైన హక్కు
(4) సాంస్కృతిక హక్కు

47. 'వీటో శక్తి' ఐక్యరాజ్య సమితి యొక్క ఈ అంగములో ఉపయోగించబడుతుంది
(1) భద్రతా మండలి
(2) సాధారణ సభ
(3) ధర్మ కర్తృత్వమండలి
(4) కార్యదర్శి వర్గం

48. 'సామాజిక భద్రత' బాలల హక్కులలో ఈ కోవకు చెందుతుంది
(1) రక్షణ హక్కు
(2) జీవించే హక్కు
(3) భాగస్వామ్య హక్కు
(4) అభివృద్ధి హక్కు

49. 'అవశిష్ట అంశములు' – ఈ జాబితా నందు కలవు
(1) రాష్ట్ర జాబితా
(2) కేంద్ర జాబితా
(3) జాబితా చేయబడలేదు
(4) ఉమ్మడి జాబితా

50. ప్రభుత్వాన్ని నిర్మాణాత్మకంగా విమర్శించే హక్కు

(1) న్యాయపరమైన హక్కు

(2) నైతిక హక్కు

(3) ప్రాథమిక హక్కు

(4) రాజకీయ హక్కు

51. ఈ క్రిందివానిని గమనింపుము

A) పార్లమెంటరీ విధానంలో కార్య నిర్వాహక శాఖలోని మంత్రివర్గం శాసన సభకు బాధ్యత వహిస్తుంధి

B) అధ్యక్ష విధానంలో కార్య నిర్వాహక వర్గం శాసన సభకు బాధ్యత వహించదు

సరియైన దానిని గుర్తించుము.

(1) రెండూ సత్యదూరములే

(2) రెండూ సత్యములే

(3) 'B' మాత్రమే సత్యము

(4) 'A' మాత్రమే సత్యము

52. ఈ బ్యాంకు 'క్లియరింగ్ హౌస్' గా వ్యవహరిస్తుంది.

(1) S. B. I.

(2) S. B. H.

(3) R. B. I.

(4) I. O. B.

53. ద్రవ్యోల్బణం సం॥రానికి 2% కన్నా తక్కువ ఉన్నట్లయితే దానిని యిలా అంటారు ...........

(1) ప్రాకే ద్రవ్యోల్బణం

(2) నడిచే ద్రవ్యోల్బణం

(3) దూకుడు ద్రవ్యోల్బణం

(4) పరుగెత్తే ద్రవ్యోల్బణం

54. ఒక వ్యాపార వేత్త తన ఉత్పత్తిని ఒక నెలలోనే పెంచడానికి, మూలధనాన్ని కార్మికుల సంఖ్యను పెంచినట్లయితే దీనిని ఈ విధంగా అంటారు .....

(1) సరఫరా సూత్రము

(2) క్షీణోపాంత ప్రయోజన సిద్ధాంతము

(3) చరానుపాత సిద్ధాంతము

(4) తరహాననుసరించు ప్రతిఫలాల సిద్ధాంతము

55. (ఫిస్కల్ లోటు) – (వడ్డీ చెల్లింపులు) అనగా

(1) ఫిస్కల్ లోటు

(2) ప్రాథమిక లోటు

(3) రెవెన్యూ లోటు

(4) బడ్జెట్ లోటు

56. 20 ఎకరాలకు పంట దిగుబడి 800 బస్తాల వరి అయితే ఎకరాకు దాని ఉత్పాదకత

(1) 80 బస్తాలు

(2) 40 బస్తాలు

(3) 60 బస్తాలు

(4) 100 బస్తాలు

57. ఒక కర్మాగారంలో అగ్ని ప్రమాదం జరగడం వలన మూతపడి, అక్కడ పని వారికి కొద్ది నెలలు పని లేకుండా పోయింది. ఈ తాత్కాలిక నిరుద్యోగితను యిలా అంటారు

(1) ఋతు సంబంధ నిరుద్యోగం

(2) స్వచ్ఛంద నిరుద్యోగం

(3) అనిచ్ఛా పూర్వక నిరుద్యోగం

(4) ఘర్షణ నిరుద్యోగం

58. రాజ్, ఒక ప్రముఖ వ్యాపారవేత్త, తన కొనుగోలు బిల్లు చెల్లింపునకు తన ఖాతాలోని సొమ్ముకంటే ఎక్కువ డ్రా చేసుకోవాలంటే బ్యాంకు ఈ సదుపాయం కలుగ చేస్తుంది

(1) నగదు ఋణం

(2) బిల్స్ ఆఫ్ ఎక్స్చేంజిలో డిస్కౌంట్ నివ్వుట

(3) సాధారణ ఋణం

(4) ఓవరు డ్రాఫ్టు

59. మూడో పంచవర్ష ప్రణాళిక లక్ష్యం

(1) స్వయం సమృద్ధి

(2) గరీబీ హటావో

(3) ధరల నియంత్రణ

(4) ఉపాధి కల్పన

60. పరోక్ష పన్నుకు ఒక ఉదాహరణ

(1) ఎస్టేట్ సుంకం

(2) కార్పోరేషన్ సుంకం

(3) వాహనములపై పన్ను

(4) భూమి శిస్తు

61. రాము కొన్ని వస్తువులను, తను సంతకంతో ఉన్న బిల్లును రహీమ్‌కు పంపి మూడు నెలల్లోగా చెల్లించాలని అడిగాడు. రహీమ్ వస్తువులని తీసుకుని, బిల్లు సంతకం చేసి రాముకు త్రిప్పి పంపాడు. ఈ ద్రవ్యము

(1) బిల్లు ఆఫ్ ఎక్స్చేంజి

(2) న్యాయాత్మక టెండరు ద్రవ్యము

(3) పేపరు ద్రవ్యం

(4) బాండులు

62. క్రింది సూత్రమును గమనించి, విలువను కనుగొనుము. లాభం (Pr) = మొత్తం రాబడి (TR) − మొత్తం వ్యయం (TC).

TR = TC అయిన Pr =

(1) (−1)

(2) (+1)

(3) (±1)

(4) ('0')

63. స్థూల జాతీయోత్పత్తిలో ఎగుమతులు, దిగుమతులను యిలా సూచిస్తారు

(1) I, G

(2) C, I

(3) X, M

(4) R, P

64. అంతరంగిక వ్యవస్థాపనకు ఉదాహరణ

(1) ప్రొప్రైటర్ విధానము

(2) బహుళ విభాజిత రూపాలు

(3) సహకార సంఘము

(4) భాగస్వామ్యము

65. 'జనపనార' ను సంచీగా తయారు చేయడం మూలంగా 'సంచీ'కు కలుగు ప్రయోజనం ఈ రకమైనది.

(1) స్థల ప్రయోజనం

(2) సేవా ప్రయోజనం

(3) కాల ప్రయోజనం

(4) రూప ప్రయోజనం

66. పురాతన కాలంలో నావికులకు సహాయం చేసిన నక్షత్ర మండలం

(1) గ్రేట్ బేర్

(2) ఒరియన్

(3) స్కార్పియో

(4) జెమిని

67. ఖండచలన సిద్ధాంత ప్రథమ రూపకర్త

(1) అబ్రహాం కోర్టిలియస్

(2) ఐసాక్ న్యూటన్

(3) ఐన్‌స్టీన్

(4) కోపర్నికస్

68. 'కాంతి వత్సరం' అంటే

(1) దూరమునకు కొలమానము

(2) కాలమునకు కొలమానము

(3) వేగము మరియు కాలమునకు కొలమానము

(4) వేగమునకు కొలమానము

69. భూమి పై నున్నవారికి చంద్రుడు ఎప్పుడూ ఒకవైపే కనబడుటకు గల కారణం

(1) చంద్రుని పరిభ్రమణ కాలం భ్రమణ కాలం కన్నా తక్కువ

(2) చంద్రుని భ్రమణ కాలం పరిభ్రమణ కాలం కన్నా తక్కువ

(3) చంద్రుడు మనకు సుమారు 3,84,400 కి.మీ. దూరంలో ఉన్నాడు

(4) చంద్రుని భ్రమణ, పరిభ్రమణ కాలాలు రెండూ సమానం

70. $82\frac{1}{2}^0$ తూర్పు రేఖాంశము నుండి భూభ్రమణ వేగంతో తూర్పు వైపునకు పరిగెత్తిన వ్యక్తి తిరిగి ఆ రేఖాంశమునకు చేరుకొనుటకు పట్టు సమయం.

(1) 24 గం॥ లు

(2) 12 గం॥ లు

(3) 48 గం॥ లు

(4) 18 గం॥ లు

71. భూమి సూర్యుని నుండి గ్రహిస్తున్న శక్తిని పరావర్తనం చేయనట్లయితే ఈ విధంగా జరగవచ్చు.

(1) సౌర స్థిరాంకము తగ్గవచ్చును

(2) సౌరవికిరణము జరగదు

(3) భూమి యొక్క ఉపగ్రహ చిత్రాలు సరిగా కనపడక పోవచ్చును

(4) భూవికిరణము పెరగవచ్చు

72. ఇది 'కొరియాలిస్' ఎఫెక్ట్ యొక్క ఫలితము

(1) దీని మూలంగా ఉత్తరార్థగోళంలో వీచే పవనాలు కుడి వైపునకు, దక్షిణార్ధ గోళంలో వీచే పవనాలు ఎడమ వైపునకు నెట్ట బడుతున్నాయి

(2) దీని మూలంగా ఉత్తరార్ధగోళంలో వీచే పవనాలు ఎడమవైపుకు నెట్ట బడుతున్నాయి

(3) దీని మూలంగా ఉత్తర, దక్షిణార్ధ గోళాలు రెంటిలోను పవనాలు కుడివైపునకు నెట్ట బడుతున్నాయి

(4) దీని మూలంగా దక్షిణార్ధ గోళంలో వీచే పవనాలు కుడి వైపునకు నెట్ట బడుతున్నాయి

73. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్-అగ్రము' వద్ద భూకంపము సంభవించింది. దాని 'S' తరంగములు ఈ ప్రాంతానికి ముందుగా చేరతాయి.

(1) ఈజిప్ట్ (2) బ్రెజిల్

(3) అంటార్కిటికా (4) ఆస్ట్రేలియా

74. రేఖాంశాల నడుమ భారత దేశ విస్తృత ఈ ప్రాంతాల మధ్య కొలవబడినది

(1) గుజరాత్ నుండి మిజోరం వరకు

(2) రాజస్థాన్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు

(3) రాణ్ ఆఫ్ కచ్ నుండి మిజోరం వరకు

(4) రాణ్ ఆఫ్ కచ్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు

75. 'డెహ్రాడూన్' ఈ శ్రేణుల మధ్య ఉన్నది.

(1) హిమాచల్, హిమాద్రిల నడుమ

(2) శివాలిక్, హిమాచల్ ల నడుమ

(3) ట్రాన్స్ హిమాలయ మండలం మరియు హిమాచల్ వరుస లలో

(4) హిమాద్రి, ట్రాన్స్ హిమాలయం మండలం నడుమ

76. అతి పెద్ద అలల శ్రేణులను మనం ఈ నెలలో చూడవచ్చును

(1) మార్చి

(2) జనవరి

(3) ఆగస్టు

(4) జూన్

77. 'మిస్సిసిపి' నది దీనిలో కలుస్తుంది

(1) మెక్సికన్ గల్ఫ్

(2) అట్లాంటిక్ మహాసముద్రము

(3) ఆర్కిటిక్ మహాసముద్రము

(4) పసిఫిక్ మహాసముద్రము

78. వాతావరణములోని ఈ పొర విమాన ప్రయాణానికి అనుకూలము

(1) ఐనో ఆవరణము

(2) ట్రోపో ఆవరణము

(3) స్ట్రాటో ఆవరణము

(4) శూన్యావరణము

79. పశ్చిమ కనుమలకు 'పవన మార్గము' లో నున్న మహాబలేశ్వరం ఈ రకపు వర్షాన్ని పొందుతుంది

(1) వ్యతిరేక చక్రపాత వర్షపాతము

(2) సంవహన వర్షపాతము

(3) చక్రపాత వర్షపాతము

(4) పర్వతీయ వర్షపాతము

80. 'నిద్రాణాగ్ని పర్వతా'లకు ఒక ఉదాహరణ

(1) వెసూవియస్ పర్వతం

(2) క్రాకటోవా పర్వతం

(3) మానలోవా పర్వతం

(4) ఫ్యూజియామా

81. 'కాబు' తెగ ఆదిమ వాసులు ఈ ప్రాంతీయులు

(1) మలేషియా అడవి

(2) కాంగో హరివాణము

(3) సుమత్రా

(4) బోర్నియో

82. 'కంగారు' ల ఉనికి ఆస్ట్రేలియాకు ఈ బిరుదు నిచ్చింది

(1) సజీవ శిలాజ భూమి

(2) ద్వీప ఖండము

(3) లాగూన్ల భూమి

(4) గొప్ప ఆర్టీసియన్ హరివాణము

83. 'చిలుక' మరియు 'కొల్లేరు' సరస్సులకు మధ్య ప్రవహించు నది

(1) కృష్ణ

(2) గోదావరి

(3) బ్రాహ్మణి

(4) మహానది

84. 'వంక క్రమక్షయం' భారత దేశంలో ఈ రాష్ట్రంలో జరుగుతుంది

(1) అరుణాచల్ ప్రదేశ్

(2) హిమాచల్ ప్రదేశ్

(3) గుజరాత్

(4) బీహార్

85. ఈ నగరాల మధ్య ప్రయాణించే విమానం ఆంధ్రప్రదేశ్ గగన తలంపై ఎగురుతుంది

(1) భువనేశ్వర్ – ఢిల్లీ

(2) ముంబయి – వారణాసి

(3) చెన్నై – పూనా

(4) కోజికోడ్ – చెన్నై

86. ఇది హిందూ మహాసముద్రపు సముద్ర ప్రవాహము కాదు

(1) ఉత్తర భూమధ్య రేఖా ప్రవాహము

(2) యిండియన్ కౌంటర్ ప్రవాహము

(3) వెస్ట్ విండ్ డ్రిఫ్ట్

(4) మొజాంబిక్ ప్రవాహము

87. 2004 వ సం॥ రము లో హిందూ మహాసముద్రములో వచ్చిన చారిత్రాత్మక సునామి యొక్క మాగ్నిట్యూడ్

(1) 7.0

(2) 6.0

(3) 9.0

(4) 8.0

88. పట్టికను గమనించి సరికాని వివరణను గుర్తించుము

ప్రస్తుత ప్రపంచ జనాభా వృద్ధిరేటు

| ప్రదేశం | వృద్ధి రేటు |
|---|---|
| 1. అభివృద్ధి చెందిన దేశాలు | 0.6 |
| a. ఐరోపా | 0.3 |
| b. ఉ॥ అమెరికా | 0.9 |
| 2. అభివృద్ధి చెందుతున్న దేశాలు | 2.0 |
| a. ఆఫ్రికా | 3.0 |
| b. ద॥ అమెరికా | 2.3 |
| c. ఆసియా | 1.7 |

(1) అభివృద్ధి చెందిన దేశాలు అత్యంత అల్పవృద్ధి రేటును నమోదు చేస్తున్నాయి

(2) అభివృద్ధి చెందుతున్న దేశాలు జనాభా వృద్ధి రేటు మూలంగా అభివృద్ధి చెందుతున్నాయి

(3) కొన్ని దేశాలు జనాభా పెంచుకోవాలి, కొన్ని తగ్గించుకోవాలి

(4) అభివృద్ధి చెందుతున్న దేశాలు అత్యంత అధిక వృద్ధి రేటు నమోదు చేస్తున్నాయి

89. 'జోగ్' (శివ సముద్రం) జలపాతం ఈ రాష్ట్రంలో ఉన్నది

(1) తమిళనాడు

(2) కేరళ

(3) ఆంధ్రప్రదేశ్

(4) కర్ణాటక

90. 7 వ నంబరు జాతీయ రహదారి ఈ నగరం గుండా పోతుంది

(1) నాసిక్

(2) అహమ్మదా బాదు

(3) జబల్‌పూర్

(4) దిస్పూర్

91. 'మెస్టిజో' మిశ్రమ జాతి రక్తం ఈ జాతుల మిశ్రమం

(1) యూరోపియన్లు, ఆఫ్రికన్లు

(2) అమెరికన్ యిండియన్లు, యూరోపియన్లు

(3) యూరోపియన్లు, రష్యన్లు

(4) ఇండియన్లు, ఆఫ్రికన్లు

92. ఈ దేశంలో 'కాండి' ని ఒక ప్రముఖ పట్టణంగా గుర్తిస్తారు

(1) శ్రీలంక

(2) మయన్మార్

(3) నేపాల్

(4) బంగ్లాదేశ్

93. దక్షిణ ఆఫ్రికాలోని సమశీతోష్ణ మండల గడ్డి భూములను యిలా పిలుస్తారు

(1) ప్రయరీలు

(2) వెల్డులు

(3) పంపాలు

(4) స్టెప్పీలు

94. 'లిబియా' కు ఉత్తరాన ఉన్న సరిహద్దు

(1) అట్లాంటిక్ మహాసముద్రం

(2) అరేబియా సముద్రం

(3) హిందూ మహాసముద్రం

(4) మధ్య ధరా సముద్రం

95. ఒక 'మాప్' చిత్రములోనున్న 'ప్లస్' (+) గుర్తు దీనిని సూచిస్తుంది

(1) నూనెబావి

(2) ఊటబావి

(3) బావి

(4) గని

96. ఆది మానవులు వ్యవసాయాన్ని ఏ యుగంలో ప్రారంభించారు

(1) మధ్య రాతి యుగం

(2) పాతరాతియుగం

(3) లోహయుగం

(4) నవీన శిలా యుగం

97. హరప్పా సంస్కృతికి చెందిన 'ధోలవీరా' ఏ రాష్ట్రములో ఉండేది

(1) పంజాబు

(2) రాజస్థాన్

(3) హర్యానా

(4) గుజరాత్

98. షోడశ మహాజన పదాలలో ఒకటైన 'గాంధార' ఏ నది / నదుల ఒడ్డున ఉండేది

(1) నర్మద

(2) గోదావరి, దాని ఉపనదులు

(3) సింధు, దాని ఉపనదులు

(4) గంగ, దాని ఉపనదులు

99. 'ఐరోపా జబ్బుమనిషి' గా పిలువబడిన దేశం

(1) స్వీడన్

(2) ఫ్రాన్సు

(3) రష్యా

(4) టర్కీ

100. 'ఆస్తిక దర్శనము' లనబడే ఆరు హిందూ తత్వ సంప్రదాయాలలో ఒకటి

(1) న్యాయము

(2) ధర్మము

(3) అహింస

(4) సత్యము

101. 'విశాల రంగస్థలం మీద త్వరలో ప్రదర్శింపబోయే గొప్ప నాటకానికి డ్రస్ రిహార్సల్' గా అభివర్ణించబడిన యుద్ధం

(1) ఫ్రాంకో ప్రష్యన్ యుద్ధం

(2) రష్యా, జపాన్ యుద్ధం

(3) స్పానిష్ అంతర్యుద్ధం

(4) టర్కీ, ఇటలీ యుద్ధం

102. 'మయా నాగరికత' ఈ ప్రాంతానికి సంబంధించినది

(1) పెరు

(2) మధ్య అమెరికా

(3) ఘనా

(4) చిలి

103. మహమ్మదు ప్రవక్త జీవితంలో 'హిజ్రా' ను ఇలా పేర్కొంటారు

(1) హీరా పర్వతాలలో ఆయన ధ్యానం

(2) ఆయన వివాహము

(3) 'మక్కా'ను వదిలి 'మదీనా' కు వెళ్ళుట

(4) తానే ప్రవక్తనని ప్రకటించుకోవడం

104. 'హిందూ మత్ పంథా' ని ప్రపంచానికి తెలియ చెప్పిన భారత మాత ముద్దు బిడ్డ

(1) రాజా రామమోహన రాయ్

(2) రామకృష్ణ పరమహంస

(3) దయానంద సరస్వతి

(4) స్వామి వివేకానంద

105. గ్రీకులకు, ఆర్యులకు ఈ విషయములో సామ్యము కలదు

(1) వస్త్ర ధారణ

(2) భోజనపు అలవాట్లు

(3) ప్రకృతి శక్తుల ఆరాధన

(4) పరిపాలన

106. 'సిరాజ్–ఉద్–దౌలా' కు సంబంధించిన ఒక సంఘటన

(1) బక్సారు యుద్ధం

(2) దివానీ హక్కు

(3) కలకత్తా చీకటి గది ఉదంతం

(4) బెంగాలులో ద్వందపాలన

107. భారత దేశంలో ఆంగ్ల విద్య వలన కలిగిన అననుకూల ఫలితం

(1) భారతీయులకు ఉద్యోగావకాశాల పెరుగుదల

(2) భారతీయులలో జాతీయ భావం మొలకెత్తినది

(3) సంస్కృత సాహిత్యానికి, ప్రజలకు మధ్య అగాధం ఏర్పడింది

(4) మూఢాచారాలను వదిలివేయుటకు మార్గం సుగమమయింది

108. 1815 వియన్నా సమావేశం యొక్క కన్వీనరు

(1) ఫ్రాన్సిస్

(2) మెటర్నిక్

(3) లార్డ్ కాజిల్ రీగ్

(4) జార్ అలగ్జాండర్

109. జర్మనీ ఏకీకరణలో 'బిస్మార్క్' ను యింతుమించుగా మన దేశంలో ఈ నాయకునితో పోల్చవచ్చు

(1) బాల గంగాధర్ తిలక్

(2) లాలా లజపతి రాయ్

(3) సుభాష్ చంద్ర బోసు

(4) సర్దార్ వల్లభ భాయ్ పటేల్

110. 'తృతీయ ఇంటర్నేషనల్' సామ్యవాద ఉద్యమం 1919 సం॥ లో ఇక్కడ నిర్వహించబడినది

(1) పారిస్

(2) లండన్

(3) బీజింగ్

(4) మాస్కో

111. ఔరంగజేబు పాలన దృష్ట్యా మొగల్ సామ్రాజ్య పతనానికి ఇది ఒక నిజమైన కారణం కాదు

(1) అతని దక్కను విధానం

(2) అతని మత విధానం

(3) ఉద్యోగస్వామ్యానికి స్వతంత్ర ప్రతిపత్తి నిచ్చుట

(4) అతని రాజపుత్ర విధానం

112. శ్రీకృష్ణదేవరాయలు ఈ వంశస్థుడు

(1) సాళువ

(2) సంగమ

(3) అరవీటి

(4) తుళువ

113. ఈయన ఒక 'సూఫీ సన్యాసి' కాదు

(1) మహ్మద్ – గవాన్

(2) షేక్ మొయినుద్దీన్ ఛిస్తీ

(3) మాలిక్ మహ్మద్ జాయసీ

(4) నిజాముద్దీన్ ఔలియా

114. 'పృథ్వీరాజు మరియు పోరస్' ఈ క్రిందివానిలో వీరిరువురికి పోలిక గల అంశం

(1) వీరిరువురూ దేశరక్షణకోసం విదేశీయులతో పోరాడిన వీరులు

(2) వీరిరువురూ సమకాలికులు

(3) వీరిరువురూ స్వార్థపరులు

(4) వీరిరువురూ దక్షిణ భారతదేశపు రాజులు

115. అరబ్బు యాత్రికుడైన 'సులేమాన్' ఈ రాష్ట్రకూట రాజుకు సమకాలికుడు

(1) ధ్రువుడు

(2) దంతి దుర్గుడు

(3) మూడవ కృష్ణుడు

(4) అమోఘ వర్షుడు

116. 'కనిష్కునికి, పెషావరు' కు మధ్య గల సంబంధం

(1) కనిష్కుడు పెషావరును ఎప్పుడూ చూడలేదు

(2) పెషావరు కనిష్కుని వేసవి విడిది

(3) పెషావరు కనిష్కుని సామ్రాజ్య సరిహద్దు

(4) కనిష్కుని రాజధాని పెషావరు

117. ఈ వ్యక్తి ఐసాక్ న్యూటన్ కన్నా ముందు భూమ్యాకర్షణ శక్తిని కనుగొన్నాడు

(1) ఆర్యభట్టు

(2) వరాహమిహిరుడు

(3) బ్రహ్మగుప్తుడు

(4) శబరుడు

118. అలగ్జాండరు భారత దేశము నుండి వెను దిరుగుటకు గల కారణము

(1) అతను ఆఫ్ఘనిస్తానును వశపర్చుకోవాలను కున్నాడు

(2) అతను తన జన్మ భూమిని చూడాలనుకున్నాడు

(3) అతను భారత దేశాన్ని యిష్టపడలేదు

(4) అతని సైన్యం ముందుకు వెళ్ళుటకు నిరాకరించారు

119. 'పోరస్' కు 'అంబి' కి మధ్య నిజమైన వైరుధ్యం కలిగిన అంశం

(1) అంభి విదేశీయుడు, పోరస్ భారతీయుడు

(2) అంభి ధైర్యవంతుడు, పోరస్ పిరికివాడు

(3) అంభి అలగ్జాండర్‌తో పోరాడాడు, పోరస్ లొంగిపోయాడు

(4) పోరస్ అలగ్జాండర్‌తో పోరాడాడు; అంభి లొంగిపోయాడు

120. బుద్ధుని జీవితంలో 'మహాభి నిష్క్రమణం' అనగా

(1) బుద్ధుని జ్ఞానోదయం

(2) బుద్ధుని జననం

(3) బుద్ధుని మరణం

(4) బుద్ధుని గృహత్యాగం

121. శాతవాహనులకు సంబంధించి 'ప్రతిష్ఠానపురం' ధాన్య కటకములకు మధ్యగల సంబంధం

(1) యివి రెండు వారి రేవు పట్టణాలు

(2) యివి రెండు శాతవాహన సామ్రాజ్య సరిహద్దులు

(3) యివి రెండు వారి రాజధానులు

(4) యివి రెండు వారి శత్రువుల పట్టణాలు

122. హిట్లర్ నియంతృత్వ పాలనలో జర్మనీని వదిలిపెట్టి వెళ్ళిపోయిన ప్రముఖ వ్యక్తి

(1) డబ్ల్యూ హార్వే

(2) ఎడిసన్

(3) న్యూటన్

(4) ఐన్‌స్టీన్

123. స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ నిర్ణయాలలో చాలామంది జాతీయ నాయకులకు నచ్చనిది

(1) చంపారన్ సత్యాగ్రహం చేయుట

(2) సహాయ నిరాకరణోద్యమ నిలిపివేత

(3) క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చుట

(4) శాసనోల్లంఘనోద్యమానికి పిలుపు నిచ్చుట

124. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత టర్కీని పునర్నిర్మించిన వారు

(1) ముస్తఫా - కెమల్-పాషా

(2) టర్కీ సుల్తాను

(3) సలభైమంది పెద్ద మనుషులు

(4) మహమ్మదు - VI

125. ఈ ప్రణాళిక కమ్యూనిస్టు దేశాలకు సంబంధించినది

(1) ట్రూమన్ ప్రణాళిక

(2) మార్షల్ ప్రణాళిక

(3) మాల్తోవ్ మరియు ట్రూమన్ ప్రణాళిక

(4) మాల్తోవ్ ప్రణాళిక

126. పబ్లిక్ ఆస్తికి ఒక ఉదాహరణ

(1) విద్యుచ్ఛక్తి

(2) సముద్రపు నీరు

(3) వార్తాపత్రిక

(4) జనరేటర్

127. రోడ్డుమీద వాహనం నడుపుతున్నప్పుడు ఎడమ వైపు మాత్రమే తిరిగే అవకాశముంటే, ఈ కూడలిని ఇలా పిలుస్తారు.

(1) 'Y'- జంక్షన్

(2) 'T'- జంక్షన్

(3) 'X'- రోడ్

(4) 'L'- జంక్షన్

128. భారత దేశం 'ఆదేశ సూత్రాలు' అనే భావనను ఈ రాజ్యాంగం నుండి గ్రహించింది

(1) అమెరికా

(2) ఐర్లండ్

(3) వీమర్ రిపబ్లిక్

(4) బ్రిటన్

129. ఈ సోపానము పాఠ్య పథకమునకు హృదయం వంటిది

(1) పునర్విమర్శ

(2) ఇంటిపని

(3) ప్రదర్శన

(4) లక్ష్యాలను రాయుట

130. ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పాఠ్యబోధనలో భాగంగా దగ్గరలోగల మ్యూజియంకు సందర్శన ఏర్పాటు చేశాడు. ఉపాధ్యాయుడు ఉపయోగించిన వనరు ఈ రకమునకు చెందును.

(1) చారిత్రిక వనరు

(2) మతసంబంధ వనరు

(3) భౌగోళిక వనరు

(4) ఆర్థిక వనరు

131. బ్యాంకు మరియు బాలభవన్ అనునవి ఈ రకమైన వనరులకు ఉదాహరణలు

(1) రెండూ సాంస్కృతిక విలువగల వనరులే

(2) రెండూ ఆర్థిక విలువగల వనరులే

(3) సాంస్కృతిక విలువ కల్గిన వనరు, ఆర్థిక విలువ కల్గిన వనరు

(4) ఆర్థిక విలువ కల్గిన వనరు, సాంస్కృతిక విలువ కల్గిన వనరు

132. పాఠము నేర్చుకొన్న పిదప ఒక విద్యార్థి పబ్లిక్ ఆస్తులను కాపాడ గల్గుట అను సామర్థ్యం. ఈ లక్ష్యసాధన ఫలితం

(1) ప్రశంస (2) నైపుణి

(3) అవగాహన (4) అభిరుచి

133. పునర్విమర్శ సోపానము యొక్క ఉద్దేశ్యము

(1) విద్యార్థులకు నేర్చుకున్న జ్ఞానము నైపుణ్యాలను పునర్బలనము చెందించుట

(2) విద్యార్థులకు నూతన జ్ఞానము అందించుట

(3) ఏకధాటి బోధన నుండి మార్పును కల్గించుట

(4) విద్యార్థుల పూర్వజ్ఞానమును పరిశీలించుట

134. ఇది 'అభిరుచి' లక్ష్యం యొక్క స్పష్టీకరణ

(1) సరైన సమయంలో పన్నులు చెల్లించుట

(2) ఇతరుల అభిప్రాయములను గౌరవించుట

(3) భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అభినందించుట

(4) సెమినార్‌లలో పాల్గొనుట

135. 'పాఠశాల వాతావరణంలోకి తీసుకురాబడిన జీవిత ఆశయమే ప్రాజెక్టు' అని నిర్వచించిన వారు

(1) J. A. స్టీవెన్‌సన్ (2) జాన్ డ్యూయీ

(3) బాల్లార్డ్ (4) W. H. కిల్ పాట్రిక్

136. ఆగమన, నిగమన పద్ధతులను వరుసగా అభ్యసన యొక్క ఈ దశలో అనువైనవి

(1) ఆవరణ దశ మరియు ఆరంభ దశ

(2) ఆరంభ దశ, మరియు ఆవరణ దశ

(3) రెండూ ఆవరణ దశలోనే

(4) రెండూ ఆరంభ దశలోనే

137. 'ఎడ్యూశాట్' (EDUSAT) కార్యక్రమాలను దేశం మొత్తానికి నిర్వహిస్తున్న ఏజెన్సీ

(1) NCTE (2) SIET

(3) EFLU (4) CIET

138. కొండప్రాంతంలో గల రోడ్లను మ్యాప్‌లో సూచించుటకు ఈ రేఖలను ఉపయోగిస్తారు

(1) వక్ర రేఖలు (2) సరళ రేఖలు

(3) వాలు రేఖలు (4) వలయ రేఖలు

139. ఈ విషయ పరిజ్ఞానం నుండి సాంఘిక శాస్త్ర యదార్థాలు, భావాలు మరియు సాధారణీకరణములు గ్రహింపుము

(1) చరిత్ర, భూగోళం, పౌరనీతి మరియు అర్థశాస్త్రం

(2) చరిత్ర, భూగోళం, మరియు అర్థశాస్త్రం

(3) సామాజిక శాస్త్రాలు

(4) సామాజిక శాస్త్రం, సామాజిక మనస్తత్వ శాస్త్రం మరియు మానవశాస్త్రం

140. ఇది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని ప్రత్యేక లక్షణం కాదు

(1) మంచి సమాచారణ ఉపాధ్యాయుడు

(2) మంచి భావ ప్రసారకుడు

(3) మంచి యాత్రికుడు

(4) మంచి వర్తకుడు

141. కరికులం వ్యవస్థాపనలో 'మన భూమి పుట్టుక మరియు పరిణామము' అనే శీర్షిక 'భూమిపై జీవనము' అను శీర్షిక కంటే ముందు అమర్చబడినది. ఈ ఉపగమం కరికులం వ్యవస్థాపనలోని ఈ కోవకు చెందినది

(1) యూనిట్ ఉపగమము

(2) కాలక్రమము మరియు క్రమానుగత ఉపగమము

(3) ఉదావర్త ఉపగమము

(4) శీర్షికా ఉపగమము

142. 'విద్యార్థులలో సామాజికసమర్థతను పెంపొందించుట'- అనునది. ఒ ........

(1) లక్ష్యం (2) గమ్యం

(3) ఆశయం (4) విలువ

143. మూల్యాంకనము అనగా

(1) ప్రగతిని గూర్చిన పరిమాణాత్మక వివరణ మరియు సరైన న్యాయ నిర్ణయము

(2) ప్రగతిని గూర్చిన గుణాత్మక వివరణ

(3) మదింపు

(4) ప్రగతిని గూర్చిన పరిమాణాత్మక మరియు గుణాత్మక వివరణ మరియు సరైన న్యాయ నిర్ణయము

144. ఈ రకమైన మూల్యాంకనము ఒక విద్యార్థి ఇతరులతో కాకుండా తనకు తానే పోటీ పడునట్లు స్ఫూర్తి పొందిస్తుంది

(1) సమగ్ర మూల్యాంకనము

(2) లక్షణాత్మక మూల్యాంకనము

(3) నిర్మాణాత్మక మూల్యాంకనము

(4) నియమ రూప మూల్యాంకనము

145. సమగ్ర ప్రశ్నాపత్రమును రూపొందించుటలో దృష్టియందుంచుకొను అంశములు

(1) పరీక్షించాల్సిన లక్ష్యాలు, అడుగవలసిన ప్రశ్నల రకములు మరియు తీసికోవల్సిన విషయము

(2) పరీక్షించాల్సిన లక్ష్యాలు మరియు అడుగవలసిన ప్రశ్నల రకములు

(3) పరీక్షించాల్సిన లక్ష్యాలు మరియు తీసికోవల్సిన విషయము

(4) తీసుకోవల్సిన విషయము మరియు అడుగవల్సిన ప్రశ్నల రకములు

146. 'ధర మరియు డిమాండు మధ్యగల సంబంధమును వివరింపుండి.' అను ప్రశ్న ఈ లక్ష్యసాధనను ఉద్దేశించినది

(1) నైపుణ్యం (2) జ్ఞానం

(3) అవగాహన (4) వైఖరి

147. 'మీ నియోజక వర్గంలో పోలింగ్ శాతమును మెరుగుపరుచుటకు తీసుకోవల్సిన చర్యలను సూచించుము' అను ప్రశ్న ఠ లక్ష్యమును పరీక్షించుటకు ఉద్దేశించబడింది.

(1) అవగాహన – వివరణ ఇచ్చుట

(2) వినియోగం – సంశ్లేషణ

(3) వినియోగం – కారణములను చెప్పుట

(4) నైపుణ్యం – అనువాదం చేయుట

148. 'వివిధ మతాలున్న భారతీయ సమాజంలో లౌకికత్వం ఒక నిర్బంధ జీవన విధానం' అంగీకరిస్తారా లేదా అనంగీకరిస్తారా ? అను ప్రశ్న ఠ లక్ష్య సాధనను ఉద్దేశించినది

(1) జ్ఞానం (2) నైపుణ్యం

(3) అవగాహన (4) వైఖరి

149. 'భూమి ఆవరణములు' అను పాఠమును బోధించుటకు తోడ్పడు ఉత్తమమైన బోధనోపకరణము

(1) డయోరామా (2) నమూనా

(3) రంగుల పటము (4) భౌతిక పటము

150. ఒక కాలంలోని సంఘటనలను ప్రస్తుత కాలం నుంచి భూతకాలం వరకు మరియు భూతకాలం నుండి ప్రస్తుత కాలం వరకు చూపే కాల రేఖలు వరుసగా

(1) పురోగమన కాలరేఖలు, తిరోగమన కాలరేఖలు

(2) తిరోగమన కాల రేఖలు, పురోగమన కాల రేఖలు

(3) సచిత్ర కాలరేఖలు, పురోగమన కాలరేఖలు

(4) తిరోగమన కాలరేఖలు, సచిత్రకాలరేఖలు

151. మ్యాప్ మరియు గ్లోబులు వరుసగా

(1) రెండూ చదునుగా భూ ఉపరితలాన్ని చూపుతాయి

(2) రెండూ త్రిమితీయంగా భూ ఉపరితలాన్ని చూపుతాయి

(3) చదునుగా మరియు త్రిమితీయంగా భూ ఉపరితలాన్ని చూపుతాయి

(4) త్రిమితీయంగా మరియు చదునుగా భూ ఉపరితలాన్ని చూపుతాయి

152. సతత హరిత అరణ్యములను మ్యాప్‌పై సూచించుటకు ఉపయోగించే రంగు

(1) ముదురు ఆకుపచ్చ

(2) తేలికైన ఆకు పచ్చ

(3) పసుపు ఆకుపచ్చ

(4) తేలికైన చామన ఛాయ (లైట్ బ్రౌన్)

153. సాలార్జంగ్ మ్యూజియం మరియు హైటెక్‌సిటీ మధ్య దూరం 12 కి.మీ. అయినచో, దీనిని 1 సెం.మీ. = 1 కి.మీ. స్కేలు గల మ్యాప్‌లో ఠ విధంగా చూప వచ్చును

(1) సాలార్జంగ్ మ్యూజియంను 0 వ సెం.మీ. వద్ద మరియు హైటెక్ సిటీని 10వ సెం.మీ. వద్ద

(2) సాలార్జంగ్ మ్యూజియంను 1 వ సెం.మీ. వద్ద మరియు హైటెక్ సిటీని 13వ సెం.మీ. వద్ద

(3) సాలార్జంగ్ మ్యూజియంను 1 వ సెం.మీ. వద్ద మరియు హైటెక్ సిటీని 11వ సెం.మీ. వద్ద

(4) సాలార్జంగ్ మ్యూజియంను 2 వ సెం.మీ. వద్ద మరియు హైటెక్ సిటీని 12వ సెం.మీ. వద్ద

154. కార్టూనులు మరియు తోలు బొమ్మలు వరుసగా

(1) ద్విపార్శ్వ బోధనోపకరణము, త్రిపార్శ్వ బోధనోపకరణము

(2) త్రిపార్శ్వ బోధనోపకరణము, ద్విపార్శ్వ బోధనోపకరణము

(3) రెండూ త్రిపార్శ్వ బోధనోపకరణములే

(4) రెండూ ద్విపార్శ్వ బోధనోపకరణములే

155. అనుభవ పూర్వక అభ్యసనమును ప్రతి పాదించిన విద్యావేత్త

(1) మేడమ్ మాంటిసోరి

(2) J. F. హర్బర్ట్

(3) W. A. ఫ్రోబెల్

(4) జ్యాన్‌డ్యూయి

156. 'సంక్షేమ కార్యక్రమములు' అను పాఠ్యబోధనకు ఉత్తమమైన పద్ధతి

(1) ప్రాజెక్టు పద్ధతి

(2) సమస్యా పరిష్కార పద్ధతి

(3) యూనిట్ పద్ధతి

(4) మూలాధార పద్ధతి

157. ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పాఠ్యబోధనలో భాగంగా గోల్కొండ కోటకు సందర్శనను ఏర్పాటు చేశాడు. ఆ కోట ఈ రకమైన మూలాధారము

(1) మౌలిక సంప్రదాయము

(2) పురావస్తు సంబంధ ఆధారము

(3) లిఖిత ఆధారాలు

(4) శాసనాలు

158. ఇది సూక్ష్మ బోధన లక్షణము కాదు

(1) పాఠ్యబోధన సమయావధి 15–20 ని॥ లు

(2) ఒక సారి ఒకే నైపుణ్యమును ఆచరించుట

(3) తరగతి పరిమాణము 5–10 మంది విద్యార్థులకు తగ్గించుట

(4) పాఠ్యాంశములోని ఒకే భావనకే పరిమితమగుట

159. ఈ దిగువ సూక్ష్మ బోధన చక్రములోని సోపానాలు వరుసక్రమము మార్చి ఈయబడినవి

a) పునఃబోధన

b) ప్రతిపుష్టి

c) పునఃయోచన

d) పునఃప్రతిపుష్టి

e) యోజన

f) బోధన

సరియైన క్రమమును గుర్తించండి

(1) c, d, b, e, a, f

(2) e, f, b, c, a, d

(3) f, e, d, a, b, c

(4) b, c, d, f, a, e

160. ఇది పాఠ్యపథక లక్షణములలో ఒకటి కాదు

(1) బోధనాభ్యసన ప్రక్రియలో పొదుపును పాటిస్తుంది

(2) ఇది ఉపాధ్యాయుడు సరైన విషయమును ఎంచుకొనుటకు దోహదపడును

(3) ఉపాధ్యాయుడు సరియైన వ్యూహాలను ఎంచుకొనుటలో తోడ్పడుతుంది

(4) పూర్వజ్ఞాన ఆవశ్యకత లేకుండానే నూతన జ్ఞానాన్ని ఆపాదించుకొను అవకాశం కల్పిస్తుంది